

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి..

### పరీక్షా కేంద్రాల తనిఖీ చేసిన మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి.రవినాయక్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 23 ప్రభాతవార్త :** ఈనెల 15 నుండి జిల్లాలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహిస్తున్నప్పటికి తక్కిన పరీక్షలు సైతం అలాగే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. ఇంటర్ పరీక్షలలో భాగంగా గురువారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా గురువారం నాటి పరీక్షకు గైర్హాజరైన విద్యార్థులు తదితర వివరాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భగవంతాచారితో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు ఈనెల 15 నుండి ఏప్రిల్ 4 వరకు జరుగుతుండగా తక్కిన అన్ని రోజుల పరీక్షలను కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని చెప్పారు. కాగా ప్రభుత్వం బాలుర జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో 480 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 449 మంది విద్యార్థులు హాజరయ్యారు. 31 మంది గైర్హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భగవంతాచారితో పాటు డిపార్టుమెంటల్ అధికారి చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.




23ఎంబిఎన్ఆర్ 2: ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

## నేడి నుండి పవిత్ర రంజాన్‌మాసం ప్రారంభం..!

### - ఆకాశంలో తొంగి చూసిన నెలవంక
### - ముస్తాబైన మజీద్‌లు

**దేవరకద్ర,మార్చి 23 ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్‌మాసం శుక్రవారం నుండి ప్రారంభం కానుంది. రంజాన్ మాసపు నెలవంక చంద్రుడు ఆకాశంలో కనిపించడంతో రంజాన్‌మాసపు ఉపవాసదీక్షలకు ముస్లింసోదరులు శ్రీకారం చుట్టనున్నారు. దీనికి గాను ముస్లింసోదరులు అన్ని ఏర్పాట్లు చేసుకొన్నారు. ఆకాశంలో నెలవంక చంద్రుడు కనిపించినప్పటినుండి ప్రారంభమయ్యె దీక్షలు మళ్ళీ ఆకాశంలో నెలవంక చంద్రుడు కనిపించే వరకు కొనసాగుతాయి. ఈ సందర్భంగా ముస్లింసోదరులు ఉపవాసదీక్షల చేపడుతున్న నేపథ్యంలో ప్రార్థనస్థలాలైన మజీద్‌లకు వెల్లవేసి, రంగులు వేసి సిద్ధం చేశారు. రంగురంగుల విధ్యుత్‌బల్బులతో శోభాయమానంగా అలంకరించారు. మజీద్ ఆవరణలను శుభ్రం చేశారు.



**ఇఫ్తార్ విందులకు తేదీలు ఖరారు..**



విద్యుత్‌బల్బుల అలంకరణలో మజీద్

పవిత్ర రంజాన్‌మాసంలో ప్రతిరోజు ఒకరు చొప్పున ఉపవాసదీక్షలున్న ముస్లింసోదరులకు ఇఫ్తార్ విందులు ఇస్తారు. అయితే ప్రతి రోజు ఈ విందులు ఎవరు ఇవ్వాలన్న విషయంలో ఆయా గ్రామాలలో వి ందుల ఇచ్చే పేర్లతో తేదీలను ఖరారు. అలాగే ప్రతి రోజు రాత్రి మజీద్‌లలో చదివే తరావి నమాజ్‌లకోసం కూడ అన్ని ఏర్పాట్లు చేశారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని దీక్షల సమాయిన్న సూచించే చిన్నపాటి క్యాలెండర్లను ముద్రించి ఇదివరకే పంపిణీ చేశారు. దీక్షల సమయాన్ని సూచించడానికి పెద్దశబ్దం వచ్చేలా మజీద్‌లలో సైరన్లను కూడ ఏర్పాటు చేశారు.

## వేసవిలో తాగునీటి సరఫరా

## ఇబ్బంది లేకుండా నాణ్యమైన తాగునీటిని అందించాలి...

### - ఎండల అధిక ఉష్ణ తీవ్రత నుంచి ప్రజల సంరక్షణకు చర్యలు చేపట్టాలి...
### - హరితహారంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి
### - జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 23, ప్రభాతవార్త:** రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, 4 మున్సిపాలిటిల్లో నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికలతో సమర్థవంతంగా నీటి సరఫరాను అందించేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎండ తీవ్రతతో ప్రజల ఆరోగ్య సమస్యలు, వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలపై ఆర్‌డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ అధికారులు, ఇంజనీయర్లు, డీపీఓ, ఉద్యాన, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 4 మున్సిపల్స్, 710 గ్రామాల నివాస ప్రాంతాల్లోని జనాభా ఎంత, జనాభాకు సరిపోయేంత నీరు లభ్యంగా ఉందా లేదా వంటి వివరాలపై గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటిల వారిగా కలెక్టర్ సమీక్షించారు. శ్రీశైలం రిజర్వాయర్‌లో 811.80 ఫీట్లకు గాను ప్రస్తుతం 35.370 టీఎంసీల నీటి లభ్యత ఉందని, శ్రీశైలం జలాశయంలో 25 టీఎంసీల వరకు వస్తే జలాశయం నుంచి లిఫ్ట్ చేయడం ఇబ్బంది అవుతుంది కాబట్టి సాగర్ జలాల నుంచి రివర్స్ పంపిన ద్వారా శ్రీశైలం జలశాయానికి తరలించి తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నామని, ప్రతి రోజు తాగునీటికై 0.6 టీఎంసీలు, ప్రతిమాసానికి 2.4 టీఎంసీలు తాగునీటిని సరఫరా చేసేందుకు ప్రణాళిక బద్దంగా చేస్తున్నామని ఈఈఆర్‌డబ్ల్యూఎస్ సుధాకర్‌సింగ్ కలెక్టర్‌కు వివరించారు. 710 గ్రామాలకు ప్రతి రోజు 79 లక్షల లీటర్ల తాగునీటికి కొరత లేకుండా మిషన్ భగీరథ ద్వారా అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని 88 చెంచు పెంటలకు తాగునీరు అందించేందుకు ఎంత డబ్బైనా ఖర్చు చేస్తామని, తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. చెంచు పెంటల్లో తాగునీటి సరఫరాకు అవసరమైన ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు మనుచౌదరి, మోతిలాల్, డీఎంహెచ్‌ఓ సుధాకర్‌లాల్, డీపీఓ కృష్ణ, అధికారులు సుధాకర్‌సింగ్, శ్రీధర్, చంద్రశేఖర్‌రావు, నాగలక్ష్మి, పాండునాయక్, హన్మనాయక్, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే చేరికలు..

### ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 23 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. భూత్పూర్ మున్సిపాలిటీ అమిస్తాపూర్‌కు చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కురుమ, యాదవ సంఘానికి చెందిన 100 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో యాదవ సంఘం అధ్యక్షులు దోకూర్ శంకర్, దుబాయ్ కృష్ణయ్య, ఎర్ర వెంకటయ్య,బత్తుల గోపాల్, దోకూర్ శేఖర్, ఎన్నెశెట్టి శ్రీనివాస్,ఆర్. శ్రీనివాస్, ఆర్.నాగరాజు, ఆర్.మైబు, ఆర్.సహదేవ్ కుర్వ సంఘం కె.తమన్న, వై.రవి, దుప్పలి అరవింద్, కె.రాజేష్,డివి కళ్యాణ్, సిహెచ్ ప్రతాప్, వై.దయానంద్, ఎస్.పెంటయ్య,ప్యాట మల్లయ్యతో పాటు బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేసిన పథకాలు దేశ వ్యాప్తంగా అమలు చేయాలని సీఎం కెసిఆర్ నడుం బిగించారని తెలిపారు. తెలంగాణ పథకాలు ఇతర రాష్ట్రాల వారు కూడా కావాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.



పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే

## ప్రజలకు మెరుగైన సేవలందించాలి..

### మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 23 ప్రభాతవార్త :** నూతనంగా శిక్షణ పొందిన పోలీసులు ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఎస్పీ నరసింహ సూచించారు. 45 రోజుల సర్వీస్ శిక్షణపూర్తి చేసుకుని జిల్లాకు తిరిగివచ్చిన 25మంది సివిల్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్‌లను ఎస్పీ చాంబర్‌లో సమావేశమై శిక్షణా తీరుతెన్నును అడిగి తెలుసుకున్నారు. తదుపరి సర్వీసులో నిర్వర్తించాల్సిన విధుల గురించి తగిన సలహాలు, సూచనలు అందించి డిపార్టుమెంట్‌కి మరింత మెరుగైన సేవలను అందించాలని తెలిపారు. అదేవిధంగా వారి ఆరోగ్య విషయంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు. వారందరిని జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు పాల్గొన్నారు.



## త్వరలో మరో విడత..

# దళితబంధు..!



**నియోజకవర్గానికి 1100 యూనిట్లు**

**ఎస్సీ, ఎస్టీలకు వైన్‌షాపుల కేటాయింపులో**

**రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలంగాణదే**

**దళితులు ఆర్థికంగా అభివృద్ధి**

**చెందితే కుల వ్యవస్థ నిర్మూలన**

**రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రిడా. వి. శ్రీనివాస్‌గౌడ్**




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 23 ప్రభాతవార్త :** అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్రం అవతరించిందని, రాష్ట్రం ఏర్పడడం వల్లే దళితల బహుజనులకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. పేద దళితులను ఆదుకునేందుకు తెలంగాణలో ప్రవేశపెట్టిన దళితబంధు పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ రంగంలో ఎస్సీ, ఎస్టీలకు వ్యాపార అవకాశాలు అనే అంశంపై స్థానిక సుదర్శన్ ఫంక్షన్ హాల్‌లో డిక్కి ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దళిత బహునులకు తెలంగాణ రాష్ట్రం, సీఎం కెసిఆర్ ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. దళితుల కోసం ప్రవేశపెట్టిన దళితబంధు, టీ ప్రైడ్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఎలాంటి బ్యాంకు లింకేజీ లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో రూ. 10లక్షలు జమ చేసేలా ప్రవేశపెట్టిన దళితబంధు ఎంతో గొప్ప పథకమన్నారు. అంబేద్కర్ జీవించి ఉంటే తెలంగాణలో అణగారిన వర్గాల కోసం అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి ఎంతో సంతోషించే వారని మంత్రి తెలిపారు. దళిత బహుజనులు అధికారం సాధించే దిశగా ఎదగాలన్నదే అంబేద్కర్




ఆశయమన్నారు. ఆయన స్ఫూర్తితోనే తెలంగాణ ప్రభుత్వం దళిత సాధికారిత కోసం కృషి చేస్తోందన్నారు. సీఎం కెసిఆర్ దళితులు ఆర్థిక సాధికారతే ధ్యేయంగా దళితబంధు ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ దఫాప్రతి నియోజకవర్గానికి 1100 యూనిట్లు ఇచ్చేందుకు సీఎం నిర్ణయించారన్నారు. దళితబంధు పథకంలో గ్రూపు యూనిట్లను ఏర్పాటు చేసి విజయవంతం అయ్యేలా చేసినట్లు తెలిపారు. కారు, ట్రాక్టర్ డ్రైవర్లను ఓనర్లుగా చేశామన్నారు. దళిత,గిరిజనులను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడానికి డిక్కి చేస్తున్న కృషి అమోఘనీయమని మంత్రి తెలిపారు. డిక్కికి నియోజకవర్గానికి కో ఆర్డినేటర్‌ను ఏర్పాటు చేసి దళితబంధు విజయవంతం అయ్యేందుకు సహకరించాలన్నారు. మహబూబ్‌నగర్‌లో డబుల్‌బెడ్ రూం గృహాలు అత్యధికం ఎస్సీ, ఎస్టీలకే కేటాయించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తెలంగాణ ఎక్సైజ్ పాలసీ విధానాన్ని మార్చేసి ఎస్సీ, ఎస్టీ, గౌడ సామాజిక వర్గానికి చెందిన వారికి వైన్ షాపుల కేటాయింపులో రిజర్వేషన్లు కల్పించినట్లు వెల్లడించారు. దశల వారిగా గిరిజన బిసి, ఓసి బంధు పథకాలు కూడా ప్రవేశపెట్టనున్నట్లు ఆయన తెలిపారు. మనదేశంలో ఉన్నట్లుగా ప్రపంచంలో మరెక్కడా కుల వ్యవస్థ లేదన్నారు. మహాత్మా జ్యోతిబాపూలె పరిశోధన ప్రకారం వృత్తుల నుంచే కులాలు ఏర్పడ్డాయని మంత్రి పేర్కొన్నారు. కులరహిత సమాజం కోసం అందరూ పాటుపడాలన్నారు. దళితులు ఆర్థికంగా ఎదిగితే కులవ్యవస్థ నిర్మూలన సాధ్యమన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన నిమిత్తం డిక్కి అవగాహన సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. దళితులు ఆత్మ న్యూనత భావం వదిలి అందరితో కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు.దళిత బంధు ఊహించని కార్యక్రమని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.దళితబంధు ద్వారా లబ్ది పొందిన విజయగాధలు తెలిపారు. దళితబంధు పథకం ద్వారా దళితులకు తెలంగాణ ప్రభుత్వం రూ. 10 లక్షల ఉచిత ఆర్థిక సాయం అందిస్తోందని, సొంత తల్లిదండ్రులు కూడా ఇంతటి సాయం చేయరని దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ డిక్కి జాతీయ అధ్యక్షుడు పద్మశ్రీ నర్రా రవికుమార్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం దళితుల కోసం ప్రవేశపెట్టిన పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు కావడం లేదన్నారు. దళితులపై తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న అభిమానానికి ఇవన్నీ నిదర్శనమన్నారు. సెక్రటేరియట్‌కు అంబేద్కర్ పేరు పెట్టినందుకు 149 అడుగుల అంబేద్కర్ విగ్రహన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీ వైస్ ఛైర్మన్ యాదయ్య,డిక్కి జాతీయ అధ్యక్షుడు పద్మశ్రీ నర్రా రవికుమార్, రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కె. రవికుమార్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రణీల్ చందర్, కౌన్సిలర్ జాజిమొగ్గ నర్సింహులు, వెంకటయ్య పాల్గొన్నారు.

## విపక్షాల కుట్రలను ధీటుగా తిప్పికొట్టాలి..

- ఆమనగల్లులో నియోజకవర్గ స్థాయి
- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం
- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీలు రమణ, వాణీదేవి

**కల్వకుర్తి,మార్చి 23 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ ప్రజారంజక పాలన చూసి ఓర్వలేని విపక్షాలు ప్రభుత్వంపై దుమ్మెత్తిపోయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయని బీఆర్ఎస్‌పార్టీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లు అన్నారు. విపక్షాల కుట్రలను ఎప్పటికప్పుడూ ధీటుగా ఎదుర్కొని వాటిని ధీటుగా తిప్పికొట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కంకణబద్ధులై ఉండాలని వారు పిలుపునిచ్చారు. గడిచిన 8ఏళ్ళ కాలంలో తెలంగాణ ప్రగతిపథంలో దూసుకుపోతుందని, సాధించిన అభివృద్ధి, ప్రభుత్వంకు లభిస్తున్న ప్రజల మద్దతును చూసి జీర్ణించుకోలేని విపక్షాలు విషం చిమ్మే కార్యక్రమాలకు తెర లేపారని వారు దుయ్యబట్టారు. ఆమనగల్లు పట్టణ సమీపంలోని కల్వకుర్తి రోడ్డులో గల ఆలేటి నారాయణసాగర్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కల్వకుర్తి నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎల్ రమణ, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ వాణీదేవి, నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు 6మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు హాజరయ్యారు. ఫంక్షన్ హాలు ఆవరణలో పార్టీ జెండాను ఎగురవేసి ఆత్మీయ సమ్మేళనాన్ని ప్రారంభించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పార్టీ ఇంచార్జ్ ఎల్.రమణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమాభివృద్ధి



బీఆర్ఎస్ పార్టీ జెండావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. తెలంగాణలోని ప్రతి ఇంటికీ బీఆర్ఎస్ పథకాలు చేరుతున్నాయని, ఇది ప్రజలకు మరింతగా వివరించేందుకు క్షేత్రస్థాయి నుండి పైక్యాడర్ వరకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ప్రతికార్యకర్త పార్టీకి అంకితభావంతో పనిచేసి ప్రత్యేక గుర్తింపు పొందాలని రమణ పిలుపునిచ్చారు. పార్టీకి కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీని భయపెట్టే కుట్రలకు తెర లేపిందని, ప్రజల మద్దతు బలంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీని ఎవ్వరు ఏమీ చేయలేరన్నారు. అనంతరం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్, ఇతర పార్టీలు ఎన్ని కుట్రలకు ప్రయత్నించినా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌పార్టీ వాటిని సమర్థవంతంగా తిప్పికొడుతుందన్నారు. మారుమూల గ్రామాలలో మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయంటే అది ప్రభుత్వ కృషివల్లే సాధ్యమైందన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల నినాదంతో ఏర్పడిన ప్రత్యేక రాష్ట్రం నేడు ఆశయసాధన కోసం పరుగులు పెడుతూ అనతికాలంలోనే ఎంతో ప్రగతి సాధిస్తుందని ఆయన కొనియాడారు. తెలంగాణ సాధించిన అభివృద్ధి స్ఫూర్తితో టిఆర్ఎస్‌పార్టీ జాతీయ రాజకీయాలలోకి ప్రవేశించిందని, దేశ రాజకీయాలలో బీఆర్ఎస్‌పార్టీ విజయం సాధించడం తథ్యమని పలువురు ధీమా చేశారు.

కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్, డిసీసీబి డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్త, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, జెడ్పీటీసీ విజితారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జైపాల్‌నాయక్, భాస్కర్‌రావు, సంజీవ్‌కుమార్‌యాదవ్, పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## ఇంటర్ విద్యార్థినికి గుండెపోటు..!

**పరీక్ష రాస్తుండగా ఘటన**

**సమయానికి స్పందించిన డిపిఆర్‌ఓ వెంకటేశ్వర్లు**

**ఆసుపత్రికి పంపడంతో తప్పిన ప్రమాదం**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 23 ప్రభాతవార్త :** ఓ విద్యార్థి ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్ష రాస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుకు గురి కావడంతో అక్కడే ఉన్న డిపిఆర్ఓ వెంటనే స్పందించి ఆసుపత్రికి పంపించడంతో ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళ్తే మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ పరీక్షలు రాస్తున్న బిందు అనే అమ్మాయికి అకస్మాత్తుగా హార్ట్ ఎటాక్ రావడంతో అక్కడే ఉన్న డిపిఆర్ఓ వెంకటేశ్వరరావు తన వాహనంలో ఆసుపత్రికి తీసుకువెళ్లే ప్రయత్నంలో ఉండగా అప్పుడు అంబులెన్స్ రావడంతో అంబులెన్స్‌లో పంపించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బిందు అనే అమ్మాయి ఆరోగ్యంగానే ఉందని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు డా. రాంకిషన్ తెలిపారు.పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనవటం మూలాన సరైన ఆహారం తీసుకోకపోవడం, తగినంత నిద్రలేని కారణంగా ఎసిడిటీ లాంటి సమస్యలు తలెత్తుతాయని కాబట్టి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా స్వేచ్ఛ వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. బిందు ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.తనకు కావాల్సిన కొన్ని ఫ్లూయిడ్స్‌ను ఇచ్చినట్లు తెలిపారు.తక్షణమే స్పందించిన వెంకటేశ్వర్‌రావుకు బాలిక కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష సెంటర్ చూసేందుకు వస్తున్నారని తెలిసి అక్కడికి కవరేజ్ నిమిత్తం వెళ్లగా అదే కేంద్రంలో ఇంటర్ 2 సంవత్సరం పరీక్ష రాస్తున్న బిందు అనే అమ్మాయికి స్ట్రోక్ వచ్చిందని అంబులెన్స్‌కు ఫోన్ చేశామని తెలుపగా ఆలస్యమైతే ప్రాణానికి ప్రమాదని భావించి తన వాహనంలో తీసుకుని బయలుదేరుతుండగా అంబులెన్స్ రాగా అందులో ఎక్కించి ఫస్ట్ ఎయిడ్ ఇప్పించి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించినట్లు తెలిపారు. వెంటనే ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాంకిషన్‌కు డా. జీవన్‌తో ఫోన్‌లో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీసినట్లు చెప్పారు. అప్పుడే సెంటర్‌కు వచ్చిన కలెక్టర్‌కు విషయం తెలిపినట్లు వెల్లడించారు. బిందు ఆరోగ్యంగా ఉండడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



విద్యార్థిని బిందును ఆసుపత్రికి తరలిస్తున్న డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు

## అధికారుల తప్పిదం..

## అధికార పార్టీ నాయకుల అత్యుత్సాహం..!

### మాగనూరు మండల వ్యాప్తంగా

### డీలర్ల పోస్టుల్లో అధికార పార్టీ నాయకుల హవా..



ఆర్డీఓను కలిసి వినతి పత్రం మర్పిస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 23 ప్రభాతవార్త :** జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలంలో డీలర్ల పోస్టుల విషయంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున భర్తీ చేయాలని ధృఢ సంకల్పంతో నోటిఫికేషన్ విడుదల చేశారు. అనంతరం వారికి పరీక్ష నిర్వహించి ఎవరెవరు ఎన్ని మార్కులు సాధించారు వివరించారు.అయితే స్థానిక అధికార పార్టీ లీడర్ గ్రామస్థాయిలో ఉండే లీడర్లు మండల స్థాయి లో ఉండే లీడర్ల అత్యుత్సాహంతో నిజాయితీగా పరీక్షలు రాసిన అధిక మార్కులు సాధించిన వారికి మొండిచేయి చూపెట్టారు. అయితే మండల పరిధిలోని కొల్పూరు గ్రామంలో ఎం. విశ్వభారతి తండ్రిపేరు ఎం. కొండయ్య నిర్వహించిన పరీక్ష ఫలితాలలో 45 మార్కులు సాధించారు. కానీ అదే గ్రామానికి చెందిన కె. అనిత వెంకట్‌రెడ్డి అనే అమ్మాయి 35 మార్కులు సాధించింది. అయితే స్థానిక అధికార పార్టీ నాయకుడి ఒత్తిడితో మాగనూరు తహసిల్దార్ ఆర్ఐ కలిసి కొల్పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ముందు నోటిఫికేషన్ బోర్డుపై అనిత వెంకటరెడ్డి డిక్లేర్ అయినట్లు వారికి ప్రొసీడింగ్ అందించినట్లు బోర్డుపై వేయడం ఎంతవరకు సమంజసమని గ్రామస్తులు అంటున్నారు. కనీస సామాజిక వర్గానికి ఎస్సీలకు చిన్నచూపు చూస్తున్న నాయకులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.అదేవిధంగా నారాయపేట ఆర్డీఓను కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం కలెక్టర్‌ను కలుస్తూ రాజకీయ నాయకులకు గ్రామస్థాయిలో ఉండే డీలర్ పోస్టుల్లో కూడా రాజకీయం చేస్తూ డబ్బులకు అమ్ముడుపోతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మక్తల్ నియోజకవర్గంలో డీలర్ పోస్టుల భర్తీ ఏ విధంగా జరిగిందో సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని బీఎస్పీ నాయకులు అన్నారు. కనీసం మాల, మాదిగల హక్కుల కోసం గ్రామస్థాయిలో ఉండే వారికి రక్షణ లేకుండా పోయిందని ప్రభుత్వం కేటాయించిన ఈ పోస్టులలో నిజాయితీగా భర్తీ చేయాల్సిన దానిలో రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసమని కొల్పూరు గ్రామస్తులు కోరుతున్నారు.

## వైభవంగా బ్రహ్మోత్సవాలు..

### వాలీబాల్ విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 23 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ రూరల్ మండలం కోడూరు గ్రామంలో ఉగాది పండుగ, వరదరాజుల స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు మంత్రి డా. వి. శ్రీనివాస్‌గౌడ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, స్థానిక సర్పంచ్ శ్రీకాంత్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్ ఉన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మంత్రి

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

**నవాబ్‌పేట,మార్చి 23 ప్రభాతవార్త :** టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సిట్ విచారణ ఉన్న నేపథ్యంలో నవాబ్‌పేట మండల నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రశ్నించ గొంతుకలను అణిచివే స్తుందని అభిప్రాయపడ్డారు. అందులో భాగంగా రాష్ట్ర ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు నిరటి రామ చంద్రయ్య, డిసిసి సెక్రెటరీ షబ్బీర్ అలీ, జడ్చర్ల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మొహ్మద్ సలావుద్దిన్, మండల కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు అజహర్ అలీ, నవాబ్‌పేట టౌన్ అధ్యక్షులు మరికంటి నర్సింహులు, చౌదూర్ సర్పంచ్ వెంకటయ్య, వార్డు మెంబర్ బంక శ్రీనివాసులు, చిర్పసత్యం, గోపాల్, శ్రీనివాసులు, దొరమోని వెంకటయ్య, కటికె నారంజీ తదితరులను ముందస్తుగా అరెస్టు చేసి అదుపులోకి తీసుకోవడం జరిగింది.



## ఘనంగా పేదల పెన్నిధి కరెంట్ కిష్టన్న జయంతి వేడుకలు

**కల్వకుర్తి, మార్చి 23, ప్రభాతవార్త:** పేదల పెన్నిధి కరెంట్ కిష్టన్న జయంతి వేడుకలను ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణంలోని ఆలేటి నారాయణ ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. కీ॥శే॥ ఎడ్మ కిష్టారెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లతో పాటు పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవ్వరికి ఏ కష్టం వచ్చిన తన దృష్టికి వస్తే ఎంతటి సమస్య అయిన తనదైన శైలిలో పరిష్కరించబడేదని, సామాన్యులకు, సానుకూల స్పందన కనపర్చడంలో వారికి మించన నాయకులు లేరని పేర్కొన్నారు. ప్రతి పేదవారికి చేసిన సహాయార్థం వారికి పేదల పెన్నిధిగా గౌరవం లభించిందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో చాలా చక్కగా పరిపాలన కొనసాగించారని, అలాంటి పాలనను వారి కుమారుడు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలో చూస్తున్నామని ఆయన అభివర్ణించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు, నాయకులు తదితరులు ఉన్నారు.




## అంధత్వ రహిత సమాజ నిర్మాణానికి కంటి వెలుగు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 23 ప్రభాతవార్త:** అంధత్వ రహిత సమాజ నిర్మాణం చేపట్టాలనే రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్ పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని 18వ వార్డులో కౌన్సిలర్ జక్క రాజ్‌కుమార్‌రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్ కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మర్రి జనార్ధనరెడ్డి ఆదేశానుసారం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించామని, కంటి వెలుగు కార్యక్రమాన్ని 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకో వాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కరుణాకర్, సంపత్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



## రంజాన్ మాసం సందర్భంగా ముస్తాబైన మస్జీదులు


### -తరావి నమాజ్‌కు ఏర్పాట్లు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 23 ప్రభాతవార్త:** రంజాన్ పవిత్రమాసం శుక్రవారం నుంచి ప్రారంభమవుతోంది. గురువారం నెల వంక కనిపించడంతో పవిత్రమాసం ప్రారంభమైంది. ముస్లింలు నెల రోజుల పాటు ఉపవాస దీక్షతో పాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఇందు కోసం ముస్లింలు నెల రోజుల పాటు ఉపవాస దీక్షతో పాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఇందు కోసం మస్జీద్‌లను ముస్తాబు చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జామ మస్జీద్‌తో పాటు అన్ని మస్జీద్‌లలో ఇషా నమాజ్ అనంతరం రాత్రి 8.30 గంటల నుంచి ప్రత్యేక తరావి నమాజ్ నిర్వహిస్తారని, అన్ని మస్జీద్‌లలో ఖురాన్ కంఠస్తం కలిగిన హాఫీజ్‌లు ప్రతి రోజు పవిత్ర ఖురాన్‌ను వినిపిస్తారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని మస్జీద్ ఏ ఖమర్ ఉన్నీసా, మస్జీదే ఏ మూసా, మస్జీదే ఏ మేరాజ్, మస్జీద్ ఏ మహమ్మదీయ, మస్జీద్ ఏ సయ్యదా అమీనా, మస్జీద్ ఏ మరియంలలో తరావి నమాజ్‌కు నిర్వాహకులు పూర్తి ఏర్పాట్లు చేశారు.




## ఎడ్మ కిష్టారెడ్డి సేవలు మరువలేనివి.

**కల్వకుర్తి, మార్చి 23 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో ఎస్టీ గురుకుల పాఠశాలలో దివంగత మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి జయంతి సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధనరెడ్డి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందించారు. ఎడ్మ కిష్టారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్మ కిష్టారెడ్డి గ్రామ స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు ఎదిగి కల్వకుర్తి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల యొక్క ఆదరాభిమానాలు పొందినటువంటి గొప్ప వ్యక్తి అని, వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలోని కిష్టన్న అభిమనాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయులు ఆనంద్‌గౌడ్, పాఠశాల ఉపాధ్యాయరాళ్లు తదితరులు ఉన్నారు.



## భగత్‌సింగ్‌కు ఘనంగా నివాళి..

**గద్వాల ప్రతినిధి,మార్చి 23 ప్రభాతవార్త :** భగత్‌సింగ్ 92వ వర్థంతిని పురస్కరించుకుని చేనుగోనిపల్లి భగత్‌సింగ్ యూత్ నాయకులు ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ దగ్గర ఉన్న భగతసింగ్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ నిర్వ హించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేను గోనిపల్లి భగత్‌సింగ్ యూత్ అధ్యక్షుడు భక్తర్ మాట్లాడుతూ విముక్తి కోసం ఉద్యమించిన మహానేత భగత్‌సింగ్ అని కొనియాడారు. బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా, దేశ స్వాతంత్ర్యం కోసం అతిచిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన వీరులు అన్నారు. జలియన్ వాలాబాగ్ దురంతంతో ప్రభావి తమైన ఆయన జీవితం స్వాతంత్ర్యం కోసం పార్లమెంటుపై పొగబాంబులతో దాడిచేసి బ్రిటిష్ వారిని భయపెట్టాడన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడి విద్యార్థి దశలోనే దేశంకోసం తన ప్రా ణాలను సైతం అర్పించిన మహనీయుడు భగత్‌సింగ్ అని పేర్కొన్నారు. నేటి యువత చదువు ల్లోనూ సామాజిక స్పృహలోనూ భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకుని, ఎదురయ్యే కష్టాలను ఛే దించడం నేర్చుకోవాలని సూచించారు. అదేవిధంగా భగత్‌సింగ్, వర్థంతి, జయంతిని అధికారి కంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో,విద్యాసంస్థల్లో నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భగత్‌సింగ్ యూత్, కార్తీక్, ఫయాజ్, ఇస్లాం, అరుణ్, తిరు, అనిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# 7వ రోజు కొనసాగిన ఆత్మగౌరవ పాదయాత్ర..

### రాబోయే రోజుల్లో అసెంబ్లీలో మా గొంతును వినిపిస్తాం:గొంగళ్ల రంజిత్‌కుమార్

**గద్వాల ప్రతినిధి,మార్చి 23 ప్రభాతవార్త :** మండలంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర 7వరోజు ధరూర్ మండలం పెద్ద చింతరేవుల, భీంపురం నుండి అలాగే గద్వాల మండలంలోని రేకులపల్లి, గుంటిపల్లి, కొత్తపల్లి,చెనుగోనిపల్లి, నది అగ్రహారం వరకు ఆత్మగౌరవ పాదయాత్ర కొనసాగింది. అలాగే నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో భాగంగా గురువారం ఉయం పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామిని వారిని దర్శించుకుని పాదయాత్రను కొనసాగించారు. భీంపురం గ్రామానికి విచ్చేసిన సందర్భంగా గొంగళ్ల రంజిత్‌కుమార్‌కు గ్రామస్తులు, మహిళామణులు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు.గద్వాల మండలం రేకులపల్లి, గుంటిపల్లి, చెనుగోనిపల్లి గ్రామాలలో మహిళామణులు వీరతిలకం దిద్ది హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్‌కుమార్ మాట్లాడుతూ బహుజన ప్రజలందరిని గ్రామ గ్రామాన ఐకమత్యం చేయడానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ముందుండి పోరాటం చేస్తూ నడిగడ్డ ప్రాంతంలో సరైన విద్యా, వైద్యం, సంక్షేమం అభివృద్ధికై పోరాటం చేస్తున్నామని రాబోయే రోజుల్లో బహుజన రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా ప్రశ్నిస్తూ 70 ఏళ్ల నుండి పాలకులు చేసిన అభివృద్ధి ఏమి లేదని మనం అధికారం ఇచ్చింది వాళ్ల సంపాదనకే సరిపోయిందని అన్నారు. నడిగడ్డ ప్రాంతంలో బహుజన రాజ్యాం ఏర్పడిన రోజే మన బహుజన బ్రతుకులు బాగుపడతాయని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీ టికెట్ ఇచ్చినా,ఇవ్వకపోయినా రెండు బంగ్లాలపై గెలిచి నడిగడ్డ ప్రాంతంలో బహుజన జెండాను ఎగురవేసి అసెంబ్లీలో మా గొంతును వినిపిస్తామని కావున బహుజన నాయకత్వాన్ని నిలబెట్టడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు జిల్లా కార్యదర్శి లవన్న, నాగేష్, వీరేష్, రంగస్వామి, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ప్రేమ్‌రాజ్, తిమ్మప్ప, కెటిదొడ్డి మండల నాయకులు అంజి, భీమన్‌గౌడ్, ఏసు, ఎల్లేష్, రాము, ఉపేంద్ర పాల్గొన్నారు.



ఆత్మగౌరవ పాదయాత్రలో మాట్లాడుతున్న రంజిత్‌కుమార్



పాదయాత్రలో రంజిత్‌కుమార్

### నూతన ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ ప్రాంగణంలో

# పండ్లు, పూలు, నీడనిచ్చే మొక్కలను విరివిగా నాటాలి...

### నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 23 ప్రభాతవార్త:** నూతన కలెక్టరేట్ ఆవరణలో జరుగుతున్న బ్యూటిఫికేషన్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. కొల్లాపూర్ చౌరస్తా నాగర్‌కర్నూల్ పట్టణ పరిధిలోని నూతన కలెక్టరేట్ బ్యూటిఫికేషన్ పనులను గురువారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీశాఖ, హార్టికల్చర్ అధికారితో సమన్వయం చేసుకొని పండ్లు, ఇతర పూల మొక్కలు నాటే ప్రక్రియను వారంలో పూర్తి చేసేలా లక్ష్యం పెట్టుకొని పూర్తి చేయాలన్నారు. ఆవరణలో గ్రీనరికి ప్రాధాన్యతనిస్తూ దట్టమైన గ్రీనరీ ప్రాంతంగా తీర్చిదిద్దాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ మాసంలో నూతన కలెక్టరేట్ భవనం ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున, అధికారులు మొక్కలు నాటే ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రానున్న వారం రోజుల్లో అన్ని పనులు పూర్తయ్యేలా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చిన్న చిన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సుందరీకరణ పనుల పురోగతిపై అధిక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ మనుచౌదరి, అటవీశాఖ అధికారి రోహిత్‌గోపిడి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్‌రావు, ఆర్అండ్‌బీ డీఈ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ యాదయ్య, ఇంజనీయర్లు తదితరులు ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

### పది పరీక్షల నిర్వహణలో

# పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదు:డీఈఓ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 23 ప్రభాతవార్త:** ఏప్రిల్ 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో ఏ చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం కల్పించకుండా పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ నుంచి ఎస్సెస్సీ బోర్డు డైరెక్టర్ రమేష్‌తో కలిసి ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా మరియు మండల విద్యాశాఖ అధికారులు, డిపార్ట్‌మెంట్‌లు, చీఫ్‌సూపరింటెండెంట్‌లతో 10వ తరగతి పరీక్షల నిర్వహణపై డైరెక్టర్ దేవసన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవసేన మాట్లాడుతూ ఎస్సెస్సీ పరీక్షలపై అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంటుందని ఆమె అన్నారు. ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం కల్పించిన అది రాష్ట్ర వ్యాప్తంగా ఇబ్బందికరంగా పరిస్థితి ఉత్పన్నమవుతుందని ఆమె అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని నిబంధనలకు అనుగుణంగా ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు నిర్వహించేలా సీఎల్‌లు, ఇన్విజిలేటర్లు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ హితవు పలికారు. ఎస్సెస్సీ బోర్డు ద్వారా జారీ అయిన నియమ నిబంధనలపట్ల పూర్తి అవగాహన ఏర్పరుచుకొని ఎలాంటి లొటుపాట్లకు తావివ్వకుండా పక్కగా పరీక్షలను నిర్వహించాలని సూచించారు.పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ వసతి, ఫ్యాన్ వసతి ఉండేలా చూసుకోవాలన్నారు. హాల్ టికెట్లలో ఏమైన పొరపాట్లు ఉంటే డీఈఓ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 62 పరీక్ష కేంద్రాల ద్వారా విద్యార్థుల వివరాలను డీఈఓ గోవిందరాజులు వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమెకు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్‌రావు, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర శెట్టి, మండల విద్యాధికారి భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో డీఈఓతో పాటు అధికారులు

# ప్రజా సంక్షేమం వారి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా...

### -మంచినీటి శుద్ధి కేంద్రం ప్రారంభం -ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి

**వెల్దండ, మార్చి 23 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం, వారి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. వెల్దండ మండలం మర్రిగుంత తాండ గ్రామ పంచాయతీలోని నెమలిగుండుతాండలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పర్యటించారు. ఇచ్చిన హామీలో భాగంగా గురువారం మంచినీటి శుద్ధి కేంద్రాన్ని మాజీ జెడ్పీటీసీ సభ్యులు వెంకట్‌నాయక్, ఉప సర్పంచ్ బుజ్జి దేశ్యనాయక్‌తో కలిసి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లోరైడ్ సమస్యను అదిగమించేందుకు మంచినీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు శుద్ధ జలాలను తాగి ఆరోగ్యంగా ఉండాలన్నారు. గ్రామాలాభివృద్ధే తన ధ్యేయమని, గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నాన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా చారకొండ మండలం శేరి అప్పారెడ్డిపల్లి పరిధిలోని తూర్పుతాండ, పడమటితాండ, సోమ్లుతాండల్లో మంచినీటిశుద్ధి కేంద్రాలను చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పూల్‌సింగ్, రాంచందర్‌నాయక్, నారాయణతో పాటు ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.



మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

# భగత్‌సింగ్ ఆశయ సాధనకై పోరాడుదాం..

**మక్తల్,మార్చి23 ప్రభాతవార్త:** భగత్‌సింగ్ రాజ్‌గురుసుఖ్‌దేవ్ 92వ వర్థంతిని ఖాన్‌దొడ్డి గ్రామంలో ఘనగా నిర్వహించారు. కార్యక్రమానికి పివైఎల్ నాయకులు మల్లేష్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్‌సింగ్ రాజ్‌గురు సుఖదేవ్ ఆలోచన విధానం ప్రకారం దేశంలోని యువత అనుసరించి దేశంలో జరుగుతున్న మత విద్వేషాలకు ఉన్మాద దాడులకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు.అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల పట్ల నిరుద్యోగుల పట్ల చిన్నచూపు వహించడం సరైంది కాదన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య విలయతాండవం ఆడుతుండగా పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చాలా సిగ్గుచేటైన విషయం కాబట్టి ఆనాడు భగత్‌సింగ్ రాజుగురు సుఖ్‌దేవ్ ఈ దేశానికి నిజమైన స్వాతంత్ర్యం కావాలని 23 ఏళ్ల వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన నవయువ కిశోరాలు ఆలోచన ప్రకారం సామ్రాజ్యవాదం నశించాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో కుల మతోన్మాదం పెంచి పోషిస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నవ యువకులు భగత్‌సింగ్ రాజ్‌గురు సుఖ్‌దేవ్ స్పూర్తితో పోరాడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో నిరుద్యోగాన్ని రూపుమాపుతామని అనేక ప్రసంగాలు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత నిరుద్యోగాలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం ఇప్పటి వరకు అందించకపోవడం అంటేనే నిరుద్యోగుల పట్ల ఎంత ప్రేమ ఉందో మనకు అర్థమవుతుందన్నారు. ఉద్యోగ అవకాశాలు ఇస్తామని ఉద్యోగ ప్రకటనలు ఇచ్చి నేడు పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల ఆశయాలపై నీళ్ల చల్లడం జరుగుతుందన్నారు. వెంటనే నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని అన్నారు. లేని ఎడల భగత్‌సింగ్ రాజ్‌గురు సుఖ్‌దేవ్‌ల స్పూర్తితో విద్యార్థి యువకులు పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు తిమ్మప్ప,వెంకట్, రాము, అశోక్, బి. రాజు, సాంబశివ, హన్మేష్, తాయప్ప,శ్రీనివాసులు, జ్ఞానప్ప, గ్రామ యువకులు పాల్గొన్నారు.



భగత్‌సింగ్ వర్థంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## పోషణ్ అభియాన్ కార్యక్రమం...



**వెల్దండ,మార్చి 23, ప్రభాతవార్త:** చిరు ధాన్యాలు తీసుకోవడం వల్ల అనారోగ్యం భారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జ్యోతి, శంకరమ్మలు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో చిరు ధాన్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లు మాట్లాడుతూ పోషణ పక్ష వారోత్సవాలు ఏ ప్రిల్ 3వ తేదీ వరకు ప్రతి అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు పాఠశాలల్లో నిర్వహిస్తామని, చిరు ధాన్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మాసమ్మ, మల్లమ్మ, మేర్లిన్, స్వప్న, శివలీల, అలివేలుతో పాటు ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకుల హౌస్ అరెస్టు..





**మక్తల్,మార్చి 23 ప్రభాతవార్త :** పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సిట్ విచారణ ఉన్న నే పథ్యంలో మక్తల్ నియోజకవర్గంలో ని హెడ్ క్వార్టర్‌లో కాంగ్రెస్ పార్టీ ము ఖ్య నాయకులను హైదరాబాద్‌కు తరలి వెళ్లనివ్వ కుండా హౌస్ అరె స్టు చేశారు. అరెస్టు అయిన వారిలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటిశ్రీహరి, మాజీ పిసిసి అధికార ప్రతినిధి రాజుల ఆశిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు రవిందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం. శ్రీనివాస్, నారాయణపేట జిల్లా ఎస్సీ సెల్ నాయకులు గొల్లపల్లి నారాయణ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎం. రవికుమార్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కల్లూరి గోవర్ధనన, నియోజకవర్గ మీడియా ఇంచార్జి నూరుద్దిన్, మండల బిసిసెల్ నాయకులు చిన్నయ్యగౌడ్, మండల బిసి సెల్ నాయకులు ట్రాక్టర్ నరసింహ, వర్క్ గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు నరసింహ అరెస్టయిన వారిలో ఉన్నారు.

## మక్తల్‌లో పెద్ద ఎత్తున పందుల మృత్యువాత..

### సాయిజ్యోతి స్కూల్ సమీపంలో ఒకేరోజు 5 పందులు మృతి

### పెద్ద ఎత్తున చనిపోతున్నా మొద్దునిద్ర

**మక్తల్,మార్చి 23 ప్రభాతవార్త :** మక్తల్ మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున పందులు మృత్యువాత పడుతున్నాయి. గత కొన్నిరోజుల నుంచి వరుసగా పదుల సంఖ్యలో పందులు చనిపోతూ ఉండడం స్థానికులను కలవం పెడుతుంది. కొద్దిరోజుల కిందట కర్ణాటకలోని దేవసూగూరు వద్ద పందులు వైరస్ కారణంగా చనిపో యాయని అక్కడ ఇప్పుడు ఒక పంది కూడా లేదని ఆ ప్రాంతం వారు చెబుతున్నారు. ఇటు మక్తల్‌లో వరుసబెట్టి పందులు చనిపోతుండడంతో స్థానికుల్లో కలవరం మొదలవుతుంది. పందులు ఏ కారణంగా చనిపోతున్నాయి, ఒకవేళ వైరస్ కారణంగా అయితే మనుషులకు ఏమైనా ప్రమాదం ఉందా అని ఆరా తీస్తున్నారు. దీనిపై వెటర్నరీ అధికారులు చనిపోతున్న పందులను పరీక్షించి మనుషులకు ఎలాంటి ప్రమాదం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో పందులను తరలించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని వేడుకుంటున్నారు.






# మున్సిపాలిటీ హోదా

- ◆ మున్సిపాలిటీ కమిషనరేట్‌కు చేరిన ఫైల్
- ◆ నాలుగు గ్రామలు కలిపి ప్రతిపాదనలు
- ◆ నెరవేరిన కేటీఆర్ హామీ
- ◆ ఫలించిన ఎమ్మెల్యే ఆల కృషి
- ◆ మరింత అభివృద్ధి చెందడానికి అస్కారం
- ◆ ఆనందంలో పట్టణ ప్రజలు

**దేవరకద్ర,మార్చి23,ప్రభాతవార్త:** దేవరకద్రకు త్వరలో మున్సిపాలిటీ హోదా లబించనుంది. ఎట్టకేలకు పట్టణ వాసుల కల నేరవేరే సమయం దగ్గరలోనే ఉంది. ప్రజాప్రతినిధులు,అధికారుల సమిష్టి కృషి ఫలితంగా ఇది సాధ్యకానుంది. దేవరకద్రను మున్సిపాలిటీగా మార్చడానికి చేసిన ప్రతిపాదన ఫైల్ ఇదివరకే మున్సిపల్ కమీషనరేట్‌కు చేరింది.ఇంకా కేవలం కొన్ని నెలల్లోనే దేవరకద్రకు మున్సిపాలిటీ హోదా రానుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను 5జిల్లాలుగా విభజించిన తరువాత జిల్లాలో మహబూబ్‌నగర్,జడ్చర్ల,దేవరకద్ర నియోజకవర్గాలు మాత్రమే మిగిలాయి.ఇందులో మహబూబ్‌నగర్,జడ్చర్లలు ఇదివరకే మున్సిపాలిటీలుగా మారాయి. అయితే దేవరకద్ర నియోజకవర్గంలోని కొత్తకోట,భూత్పూర్‌లను కూడ మున్సిపాలిటీలుగా మారాయి. ఇకపోతే అదే తరఎహాలో దేవరకద్రను కూడ మున్సిపాలిటీ హోదా కల్పించడానికి కసరత్తును ప్రారంభించి పూర్తిచేశారు.ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కేటీఆర్‌ల సహకారంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఈ విషయంలో చేసిన కృషి ఫలించింది. ఎమ్మెల్యే ఆల సూచన మేరకు దేవరకద్రను మున్సిపాలిటీగా మార్చడానికి కావలసిన సమాచారంతో సంబందించిన ఫైల్‌ను సిద్దం చేసి కమీషనరేట్‌కు పంపించారు. దీంతో దేవరకద్రకు త్వరలో మున్సిపాలిటీ హోదా లబించనుంది. ఇది కార్యరూపం దాలిస్తే దేవరకద్ర ఓ హాట్‌కేక్‌లా మారుతుంది.దీంతో దేవరకద్రకు మహార్థశ రాబోతుంది. దేవరకద్ర మున్సిపాలిటీగా మారుస్తుండటంతో పట్టణ ప్రజలు అనందం వ్యక్తపరుస్తున్నారు.ఎమ్మెల్యే కృషిని కొనియాడుతున్నారు.

**నెరవేరిన మంత్రి కేటీఆర్ హామీ..**

భూత్పూర్‌లో గత ఏడాది జరిగిన ఓ బహిరంగసభలో మున్సిపాల్‌శాఖ మంత్రి కేటీఆర్‌కు దేవరకద్రకు మున్సిపాలిటీ హోదాకల్పించాలని ఎమ్మెల్యేఆల వెంకటేశ్వర్‌రెడి వినతిపత్రం సమర్పించారు. దీనిక స్పందించిన మంత్రి కేటీఆర్‌దేవరకద్రను మున్సిపాలిటీ మార్చడానికి అప్పట్లోనే స్పష్టమైన హామి ఇచ్చారు.అప్పటి పరిస్థితుల దృష్ట్యా దేవరకద్రను ఏడాది తరువాత మున్సిపాలిటీగా మారుస్తామని చెప్పారు. అయితే కేటీఆర్ చెప్పి ఏడాది అవుతున్న తరుణంలో దీనికి స్పందించన పనులు చకచక సాగాయి. రెండు నెలల్లో దేవరకద్రను మున్సిపాలిటీగా మారే ఆవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. ఆ దిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయి.

**దేవరకద్రలో నాలుగు గ్రామాలు విలీనం..**

దేవరకద్ర మున్సిపాలిటీ పరిదిలో మండలంలోని 4 గ్రామాలు విలీనం చేయనున్నారు.15వేల జనాభాతో మున్సిపాలిటీని ఏర్పాటు చేసే అవకాశం ఉండటంతో దేవరకద్ర సమీపంలోని పెద్దగోప్లాపూర్, బల్సుపల్లి, మీన్గవానిపల్లి,చౌదర్‌పల్లి గ్రామాలను విలీనం చేయాలని నిర్ణయించారు.ఈ గ్రామాలజనాభానుతీసుకొంటే మున్సిపాలిటీ నిబందనల ప్రకారం జనాభ సరిపో తుండటంతో ఆయా గ్రామాలనుండి అధికారులు తీర్మా నాలు తీసుకొని దేవరకద్రను మున్సిపాలిటీగా మార్చే ఫైల్‌ను సిద్దం చేసి మున్సిపాలిటీ కమీషనరేట్ పంపించారు.

### అభివృద్ధికి ఆస్కారం



మున్సిపాలిటీగా మారితే దేవరకద్ర మరింత అభివృద్ధి చెందడానికి అస్కారమేర్పడు తుంది. అన్ని వసతులు సమకూరుతాయి. అంతేగాకుండా దేవరకద్రకు మహార్థశ వస్తుంది. మండలంలోని ఆయా గ్రామాలు కూడ అభివృద్ధి చెందే అవకాశం ఉంది.దీని వెనుక ఎమ్మెల్యే ఆల కృషి చాలాఉంది. ఈ నిర్ణయంతో వెనుకబాటుతనం పూర్తిగా తొలగిపోతుంది.ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారం దీనికి తోడైంది.ప్రభుత్వం పనితీరు ప్రజలకు అద్దంపట్టింది.దేవరకద్రను మున్సిపాలిటీ మారుస్తుండటంతో పట్టణ ప్రజల తరపున ఎమ్మెల్యే ఆలకు ప్రత్యేక కృతజ్ఞతలు.

**- రమాశ్రీకాంత్‌యాదవ్, ఎంపీపీ, దేవరకద్ర**

### పట్టణ ప్రజల కల నెరవేరనుంది



దేవరకద్రను మున్సిపాలిటీగా మారుస్తుండటంతో పట్టణ ప్రజల కల త్వరలో నెరవేర నుంది. ఎన్నో రోజులుగా దీని కోసం ఎదురు చూస్తున్నాం. ఆసమయం రానేవచ్చింది. ఈ విషయంలో మంత్రి కేటీఆర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకొన్నారు. ఎమ్మెల్యే ఆల చొరవతోనే ఇది సాధ్యమైంది.మున్సిపాలిటీగా మారితే దేవరకద్ర ఓ హాట్‌కేక్‌లా మారుతుంది. అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుంది.దీంతో ముఖ్యమంత్రికి, మంత్రి,ఎమ్మెల్యేలకు మండల ప్రజల తరపున ధన్యవాధాలు.అభివృద్ధికి ప్రభుత్వం ఏ విధంగా పాటుపడుతుందో ప్రజలకు అర్థమైంది. ఇదే తరహాలో దేవరకద్రలో నిర్మించే ప్లైఓవర్ వంతెన పనులు కూడ పూర్తయ్యాయి కాబట్టి దానిని కూడ త్వరలో ప్రారంభించే అవకాశం ఉంది.

**- జెట్టినరసింహ్మారెడ్డి, దేవరకద్ర బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు**

## దళితబంధు పథకం అమలుతో దళితుల జీవితాల్లో మార్పులు

- ▸▸ వనపర్తి మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్
- ▸▸ మార్కెట్ యార్డు ఛైర్మన్ పలుస రమేష్‌గౌడ్



ఇటుకల తయారీ యూనిట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్,మార్చి 23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు పథకం దళితులు సామాజికంగా, ఆర్థికంగా స్వాతంత్రంగా ఎదగడానికి సహాయ పడిందని, ఇది పారిశ్రామిక సామర్థ్యాన్ని మెరుగుపరుస్తున్నదని, వనపర్తి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు గట్టు యాదవ్ గురువారం వనపర్తి పట్టణం హరిజనవాడలో తెలంగాణ రాష్ట్ర మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సహకారంతో దళితుడైన ద్వారపోగు శ్రీను మహేశ్వరి దంపతులకు దళిత బంధు పథకం ద్వారా సిమెంట్ ఇటుకల తయారీ యూనిట్ మంజూరు చేశారని ఈ పథకం ప్రారంభిస్తున్నామన్నారు. వనపర్తి మార్కెట్ కమిటి అధ్యక్షులు పలుస రమేష్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో దళితుల అభివృద్ధికి సంబంధించి సీఎం కెసిఆర్ చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాల్లో అద్భుత పథకం ఈ దళితబంధు పథకం అని ఈ పథకం కింద దళిత ఖాతాల్లో 10 లక్షల రూపాయలు జమచేసి ఆర్థికంగా ఎదగడానికి ప్రోత్సహిస్తున్నట్లు ఈ పథకం దళితుల జీవితాల్లో అద్భుతాలను సాధిస్తాయని తెలిపారు.అనంతరం దళితబంధు లబ్దిదారుడు శ్రీను మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారిన తరుణంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వార్డు కౌన్సిలర్ గంధం సత్యమ్మ శరవంద ప్రత్యేక చొరవతో మమ్మల్ని గుర్తించి దళిత బంధు పథకం అందించినందుకు ఆనందంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలోరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సహకారంతో దళితబంధు అందుకున్నానని దళితుల పట్ల ఏ ముఖ్యమంత్రి ఇలా అండగా నిలవలేదని దళితుల అభివృద్ధికి తోడ్పాటును అందించిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి నిరంజన్‌రెడ్డికి జిల్లాప్రజా ప్రతినిధులకు కుటుంబం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో 18వవార్డు కౌన్సిలర్ గంధం సత్యమ్మ,శరవంద భారతి ప్రేమనాథ్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ గంధం విజయకుమార్‌రెడ్డి,డి.దానేలు,గోర్లప్రేమ్‌కుమార్,రఘునాయుడు పాల్గొన్నారు.

## 24వ వార్డులో కుక్కల తరలింపు



కుక్కలను తరలిస్తున్న మున్సిపల్ సిబ్బందితో 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 23 ప్రభాతవార్త:** 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వార్డులో కుక్కల వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజల సమసలను దృష్టిలో ఉంచుకుని ఎక్కడైతే కుక్కలు వార్డులో ఉన్నాయో అక్కడికి మున్సిపాలిటీ అధికారులను తీసుకువెళ్లి కుక్కలను పట్టించి ఎంఎల్‌టి సెంటర్‌కు తరలించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను తెలుసుకుని తక్షణమే పరిష్కారం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాక్షేమం కోరే యువ నాయకుడుగా పేరు తెచ్చుకోవడం ఎంతో గర్వంగా ఉందని 24 వార్డు ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.వార్డు సమస్యల కోసం పిలిస్తే పలుకే నేతగా మంచిపేరు సంపాదించుకున్నారు.ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న గొప్ప మానవతావాది కౌన్సిలర్‌గా ఉండడం ఎంతో గర్వంగా ఉందని కాలనీవాసులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. కుక్కలతో తరలింపు కార్యక్రమంలోమున్సిపాలిటీ స్పెషల్‌డాగ్‌టీం, ఇఎల్ఎన్‌రావు, సత్యనారాయణ, సాయియాదవ్ ఉబేద్, నిజాం పాల్గొన్నారు.

## అంకిళ్లలో బీఎస్పీ గ్రామ కమిటీ ఎన్నిక

**కోయిల్‌కొండ,మార్చి 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంకిళ్ల గ్రామంలో గురువారం బీఎస్పీ పార్టీ నూతన గ్రామ కమిటిని ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమానికి నారాయణపేట బీఎస్పీ పార్టీ ఇంఛార్జి బి. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ కమిటి అధ్యక్షులుగా నరెందర్‌ను, ఉపాధ్యక్షులుగా కనకయ్య, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ, కార్యదర్శులుగా కృష్ణ, దయానంద్, కోశాధికారిగా రాజశేఖర్ వీరితోపాటు మరో 20 మందిని కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి నారాయణపేట బీఎస్పీ పార్టీ ఇంచార్జి బి. శ్రీనివాస్ మాట్లాడుతూ పేపర్ లీకేజీలకు కారణమైన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రవియాదవ్, రమేష్ యాదవ్, అరవింద్, హరీష్, వీరన్న పాల్గొన్నారు.

## ఉత్తనూరు తిరుమలరెడ్డి మొదటి వర్ధంతి

■ సంస్మరణ సభకు హాజరైన ఎమ్మెల్యేలు



తిరుమల్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**అయిజ,మార్చి 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉత్తనూరు గ్రామంలోని మిని ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కీ.శే. పులకుర్తి తిరుమలరెడ్డి మొదటి వర్ధంతి సంవత్సరికం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే డా.విఎం అబ్రహాం హాజరై తిరుమలరెడ్డి సతీమణి అలంపూర్ మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ సువర్ణమ్మ తనయుడు గౌతమ్‌రెడ్డిలతో కలిసి తిరుమల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ప్రాంగణంలో తిరుమల్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ తిరుమలరెడ్డి మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఆయనను కోల్పోయి సంవత్సరకాలం అయ్యిందంటే నమ్మలేకపోతున్నానన్నారు. ఆయన భౌతికంగా మరణించినా అనునిత్యం నా మదిలో ఎప్పటికి చిరస్మరణీయంగా ఉంటాడన్నారు.తిరుమల్‌రెడ్డిని చూసి ఎన్నో విషయాలను నేర్చుకోవడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే అబ్రహాం మాట్లాడుతూ మంచి మనసున్న మహరాజు తిరుమల్‌రెడ్డి నేడు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమైన విషయం అని ఆయన ఎన్నికల సమయంలో నా గెలుపు కోసం అహర్నిశలు శ్రమించడం జరిగింది.అదేవిధంగా కృషి చేసిన నాయకులు అదే విధంగా బాస్కెట్‌బాల్ క్రీడా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కడలేని విధంగా ఉత్తనూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పేద ప్రజలకోసం అనేకమైన హెల్త్ క్యాంపులు, ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేసిన నాయకుడన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్,వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ శ్రీధర్ గౌడ్,అయిజ ఎంపిపి నాగేశ్వర్‌రెడ్డి, గట్టుఎంపిపి విజయ్, జడ్పీటిసిలు రాజశేఖర్,ప్రభాకర్‌రెడ్డి,పిఎసిఎస్ ఛైర్మన్‌తిమ్మారెడ్డి,మల్దకల్ మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మల్దకల్ మండల మాజీ పిఎస్ అధ్యక్షులు విక్రమ్‌సింహారెడ్డి,అలంపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండ్ల రాజశేఖర్‌రెడ్డి, సత్యం, సీతారాంరెడ్డి, మాణిక్యరెడ్డి,ధర్మారెడ్డి,ఆలూరు రాముశెట్టి, నరసింహారెడ్డి, సుందర్‌రాజు, ఆంజనేయులు, నవీన్‌రెడ్డి, గజ్జలన్న, అయిజ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు, కార్యకర్తలు, అభిమానులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



మౌనం పాటిస్తున్న కార్యకర్తలు, నాయకులు

# కుక్కలు బాబోయ్..

- గ్రామాల్లోనూ విచ్చలవిడిగా తిరుగుతున్న శునకాలు
- హైదరాబాద్ సంఘటన తర్వాత కూడా మార్పు రాలే!
- అధికారులు, ప్రజాప్రతినిధుల్లో చలనం లేదు
- పొలాల వద్దకు రాత్రిళ్లు వెళ్లడానికి జంకుతున్న రైతులు





సంకలమద్దిలో సంచరిస్తున్న గ్రామ సింహాలు

**మూసాపేట,మార్చి23, ప్రభాతవార్త:** కుక్కలు అనగానే ఇప్పుడు భయం పుట్టుకొస్తున్నది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ చిన్నపిల్లవాడిని పొట్టనబెట్టుకున్న ఘటన మరువక ముందే వేర్వేరు ప్రాంతాల్లో వివిధ సంఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. అయితే కేవలం పట్టణాల్లో కాదు గ్రామాల్లో శునకాల బెడదతో జనాలు ఇబ్బంది పడతున్నారు. మండలంలోని సంకలమద్ది గ్రామంలో పదుల సంఖ్యలో గుంపులుగా కుక్కలు సంచరిస్తూ జనాలను భయబ్రాంతులకు గురి చేస్తున్నాయి.రైతుల పరిస్థితి అయితే మీర ఇబ్బందిగా మారింది.రాత్రిళ్లు పొలాల వద్దకు వెళ్లలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలను బయటికి పంపాలంటే జంకుతున్నారు. ఏదైనా సామాన్లు తీసుకు రావడానికి చిన్నపిల్లలను కిరాణం దుకాణాలకు పంపడానికి కూడా భయపడుతున్నారు.ఇప్పటికే చాలా మార్లుకుక్కలు కరిచిన ఘటనలు లేకపోలేదు.అయితే చాలావరకు ప్రాణనష్టం జరిగేంత సంఘటనలు జరగలేదు.

**పిల్లల విషయంలో జాగ్రత్తలు అవసరం..**

పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనాఉన్నది. పిల్లలను ఒంటరిగా బయటకు పంపకుండా ఉంటే మంచిది. ఇటీవల జరిగిన పలు సంఘటనల్లో పిల్లలు వెళ్తున్న సందర్భంలోనే శునకాలు దాడి చేసినట్లు సీసీ పుటేజీల ద్వారా తెలుస్తున్నది. ఇప్పటికే మున్సిపల్ అధికారులు అవగాహన కల్పించినా గ్రామాల్లో అంత ప్రభావం కనిపించట్లే దని చెబుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని కుక్కల బెడదను తొలగించాలని సంకలమద్ది గ్రామస్తులు కోరుతున్నారు.

# రైతుల అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

◆ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ◆ బండలాగుడు పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

**గద్వాల ప్రతినిధి,మార్చి 23 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని 7వ వార్డు దౌదర్‌పల్లిలో ఉగాది పండగను పురస్కరించుకుని బండలాగుడు పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్ ఎద్దులకు పూజలు చేసి ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రారంభించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మధు ఎమ్మెల్యే, ఛైర్మన్‌లను శాలువ కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం అనేకమైన పథకాలు ప్రవేశపెట్టి నేరుగా ప్రజలు లబ్ధిపొందే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల లబ్ది పొందే విధంగా కులాలను గౌరవిస్తూ వారికి పూర్వ వైభవం వచ్చే విధంగా ప్రతి ఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా అహర్నిశలు ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రైతుబంధు, 24 గంటల కరెంటు,రైతుభీమా,ఇంటింటికి మంచినీళ్లు, ఆసరా పింఛన్ వంటి పథకాల అమలు చేయడం జరుగుతుంది.రైతుల కోసం రైతు సంబరాలను గతంలో లాగానే బండలాగుడు పోటీలను ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఒకప్పుడు దండగ అనుకునే వ్యవసాయం నేడు తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో పండగలా మారిందన్నారు. సీఎం కెసిఆర్ నాయకత్వంలో దేశం తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలనే లక్ష్యంతోనే బిఆర్ఎస్ పార్టీని ఆవిష్కరించారన్నారు. అగ్లీబార్ కిసాన్‌కా సర్కార్ అనే నినాదంతో రైతుల శ్రేయస్సు కోసమే బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు కృషి చేస్తుందని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, ఎంపిపి విజయ్,గద్వాల టౌన్ పార్టీఅధ్యక్షుడు గోవిందు,ఉపాధ్యక్షుడు ధర్మ నాయుడు,బిఆర్ఎస్‌పార్టీ నాయకులుభగీరథ, వంశీ,మధు, గోపాల్,మనోజ్, నాయకులు, రైతులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



బండలాగుడు పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## ఉచిత శిక్షణకు చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 23 ప్రభాతవార్త:** స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం (ఆర్ఎస్ఇటిఐ) ద్వారా కొత్త కోర్సులలో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. గురువారం తన చాంబర్‌లో నిర్వహించిన ఆర్‌సెటి జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసెటీ ద్వారా ఇచ్చే శిక్షణ కార్యక్రమాలు కొత్త కోర్సులలో ఇవ్వడంతో పాటు, ఇదివరకే శిక్షణ ఇచ్చిన కోర్సుల వారికి రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, అంతే కాకుండా వారిద్వారా వారి అనుభవాలను కొత్తవారికి తెలిపేలాగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా 2022,23 ఆర్థిక సంవత్సరానికి గాను మహబూబ్‌నగర్ జిలల్లాలో ఆర్‌సెటి ద్వారా24కార్యక్రమాలను నిర్వహించాలని,అలాగే 630మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించగా, 26కార్యక్రమాలను నిర్వహించి, 687 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆర్‌సెటి డైరెక్టర్ డిఎస్‌కె ప్రసాద్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు.ఈసమావేశంలో 2023,24సంవత్సరానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. 2023,24 సంవత్సరంలో 26 కార్యక్రమాలలో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించగా, 690 మంది అభ్య ర్థులకు శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. పౌల్ట్రీ రంగంలో శిక్షణ ఇచ్చేందుకు ఉన్న అవకాశాలను పరిరక్షించాల్సిందిగా జిల్లా పరి శ్రమల శాఖ జనరల్ మేనేజర్ బాబురావు విజ్ఞప్తి చేశారు. కాగా మహబూబ్‌నగర్‌లోని బండమీది పల్లెల్లో ఉన్న ఎస్బీఐ ఆర్‌సెటి శిక్షణా కేంద్రం ద్వారా మహిళలకు టైలరింగ్,బ్యూటీ పార్లర్ నిర్వహణ, లైట్ మోటార్ వెహికల్ ఓనర్ డ్రైవింగ్, సిసిటివిల నిర్వహణ,టూవీలర్ మెకానిక్,సెల్‌ఫోన్ రిపేర్లు,సేవలు, వస్త్ర చిత్రకళ,జూట్ ప్రొడక్ట్స్ తయారీ, డైరీ, బ్యాంకు మిత్ర తదితరరంగాలలోశిక్షణ కార్యక్రమాలుఇవ్వడం జరుగుతుంది. డిఆర్‌డిఓ యాదయ్య, జిల్లా పరిశ్రమల మేనేజర్ బాబురావు, నాబార్డు డిడిఎం ఎంవిఎస్ఎస్ శ్రీనివాస్, ఎస్బిఐ ఎజిఎర్డి, జిల్లాలీడ్ బ్యాంక్ మేనేజర్ కాల్వ భాస్కర్ హాజరయ్యారు.

## రైతు సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**అయిజ,మార్చి 23 ప్రభాతవార్త:** దేశంలో, రాష్ట్రంలో లేని విధంగా రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అలంపూర్ ఎమ్మెల్యే విఎం అబ్రహాం పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్నతాండ్రపాడు గ్రామంలో వెలిసిన శ్రీశ్రీ సత్యంమాంబ కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రైతు సంబరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతర ఉత్సవాల్లో సాంప్రదాకంగా జరుపుకునే రైతు సంబరాలు ప్రతి గ్రామంలో నిర్వహించుకోవడం రైతుల ఐకమత్యానికి నిదర్శనం అన్నారు. అలాగే రైతుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతులను ఆదుకుంటుందన్నారు. ఇందులో ప్రధానంగా రైతుభీమా రైతుబంధు వంటి పథకాలు రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అజయ్, అన్నసేవా దళం సభ్యులు పాల్గొన్నారు.

## అంబటిపల్లిలో ట్రాక్టర్ రివర్స్ పోటీలు

**గెలుపొందిన వారికి బహుమతులు అందజేత**

**లింగాల,మార్చి 23 ప్రభాతవార్త:** ఉగాది పండగను పురస్కరించుకుని గురువారం స్థానిక శ్రీ సీతారామాంజనేయ దేవాలయం దగ్గర అంబటిపల్లి గ్రామంలోని ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రాక్టర్‌యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రాక్టర్ రివర్స్ పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలలో మొత్తం 12 మంది డ్రైవర్లు పాల్గొన్నారు.మొదటి బహుమతి పుట్టమధుగౌడ్, ద్వితీయ బహుమతి శ్రీశైలంగౌడ్ పొందారు. ట్రాక్టర్ రివర్స్ పోటీలకు మొదటి బహుమి దాత సింగిల్ విండో ఛైర్మన్ జంబుల హనుమంత్‌రెడ్డి, ద్వితీయ బహుమతి దాత ట్రాక్టర్ యూనియన్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ సభ్యులు అతినారపు బాబు, శ్రీశైలంగౌడ్, జగదీష్, చంద్రగౌడ్ తదితరులు ఉన్నారు.

## కాంట్రాక్టు ఉపాధ్యాయులకు పండగపూట జీతాలులేక పస్తులు?

**లింగాల,మార్చి 23 ప్రభాతవార్త :** కాంట్రాక్టు ఉపాధ్యాయులకు పండగపూట జీతాలు లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొన్నదని, కాంట్రాక్టు ఉపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్ అన్నారు. గురువారం విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో నాగర్‌కర్నూల్ జిల్లాలో 65 మంది కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని గత ఆరు నెలలుగా జీతాలు లేక అనేక రకాల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్టోబర్ 2022 నుండి నేటివరకు ఆరు నెలలు అవుతుందని పండగ పూటకూడా జీతాలు లేకపస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ విషయంపై జిల్లా అదికారులను అనేకసార్లు కలిసిన సమస్య పరిష్కారం కాలేదన్నారు. తక్షణమే అధికారులు స్పందించి కాంట్రాక్టు ఉపాధ్యాయులకు జీతాలు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జీతాలు విడుదల చేయకపోతే నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అదేవిధంగా దీనికి మద్దతుగా రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం టిఎస్, టిడబ్యూటియు రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తిరుపతయ్య మద్దతు ప్రకటిస్తూ సమస్య పరిష్కారం కాకపోతే దీనికి మద్దతుగా మా సంఘం వారికి అండ దండగా ఉంటూ పోరాటం చేస్తామని తెలిపారు.

## ఎంపిటిసి శంకర్ అకాల మరణం బాధాకరం

### -ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**చౌడపూర్ మార్చి23,ప్రభాతవార్త :**
మండల కేంద్రం చౌడపూర్‌కి చెందిన ఎంపిటిసి శంకర్ అనారోగ్యం బారినపడి అకాల మరణం చెందాడం బాధకరం అని కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి భరోసా కల్పించారు. గురువారం చౌడపూర్‌లోని శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులు ధైర్యం చెప్పారు. తక్షణ సహాయంగా పదిలే రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మెల్యేతో పాటు కె.రాజు, సుధాకర్ రెడ్డి, నాగరాజు, నరసింహ, నర్సింలు, యాదయ్య, మోబిన్, బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు.

## దళితుల దేవాలయ బహిష్కరణ హేయమైన చర్య

### - అగ్రకుల అహంకార సర్పంచ్‌ను భర్తరఫ్ చేయాలి

### -ఉమ్మడి మండలాల ఎమార్పిఎస్ ఇంచార్జీ పెంటనోళ్ల రవి కుమార్

**నందిగామ మార్చి23,ప్రభాతవార్త :** వికారాబాదు జిల్లాలో కేరేళ్ల గ్రామంలో ఉగాది పర్వదినం రోజున దళితుల దేవాలయ బహిష్కరణ అత్యంత హేయమైన చర్య అని ఉమ్మడి కొత్తూరు, నందిగామ మండలాల ఎమ్మార్పిఎస్ ఇంచార్జీ పెంటనోళ్ల రవి కుమార్ జరిగిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పండగ రోజున దళితులను గుడి బహిష్కరణ చేసిన అగ్రకుల సర్పంచ్ నర్సింహా రెడ్డిని బర్తరఫ్ చేసి కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుల దురహంకారంతో సర్పంచ్ వ్యవహరించి దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాడని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునారావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని ,లేని యేడ ల ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

## పీపుల్స్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్



కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు.

**తాండూరు, మార్చి 23, ప్రభాతవార్త :**
తాండూరు పట్టణంలోని పీపుల్స్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్‌ను ప్రారంభించారు. గురువారం తాండూరు మండ పరిధిలోని గౌతాపూర్, చెంగోల్, గోపన్‌పల్లి గ్రామాలలో ప్రత్యేక క్యాంప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌతాపూర్ ఎస్ఐ విమల, సర్పంచ్ రాజప్ప, కళాశాల కరస్పాండెంట్ ఉత్తంచంద్, ప్రిన్సిపాల్ సత్యానంద్ ప్రోగ్రామ్ అఫీసర్లు రవీందర్‌రెడ్డి, స్వాతి, మంజుల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో విద్యార్థులు గ్రామాలలో చేపట్టే వివిధ సేవాకార్యక్రమాలు వివరించారు. విద్యార్థులు 7 రోజుల పాటు ఆయా గ్రామాలలో ప్రజల దగ్గరే ఉంటూ వేసవిలో సంభవించే వడదెబ్బ, నీటి ప్రాముఖ్యత, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అంజిలప్ప, వీరన్న, ప్రశాంత్‌కుమార్, మంజులబాయి, నాగేశ్వరచారి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నంది పురస్కారానికి ఎంపికైన విజయ్‌కుమార్ స్వామి

**తాండూరు, మార్చి 23, ప్రభాతవార్త :**
హైదరాబాద్ కళా నిలయం వారు నిర్వహిస్తున్న నంది పురాస్కారానికి తాండూరుకు చెందిన మఠం విజయ్‌కుమార్ స్వామి ఎంపికయ్యారు. శ్రీ కాళికాదేవి దేవాలయ అర్చకులుగా గత రెండు దశాబ్దాలుగా పురోహితం, వాస్తు, జ్యోతిష్యంలో భక్తులకు సేవలు అందిస్తున్న పురోహితులు విజయ్ కుమార్‌ను నంది పురస్కారానికి ఎంపిక చేశారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అర్చక అవార్డును అందించింది. పురోహిత రత్న, వైదిక బ్రహ్మ, ప్రతిస్థాపన చార్య తదితర ఎన్నో పురస్కారాలను అందుకున్నారు. అంతేకాకుండా గత కొన్ని రోజుల క్రితం వైదిక ధర్మాచరణ విభూషణ రత్నను అందుకున్నారు. ఈ నెల 26న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్ర భవన్‌లో జ్యోతిష్య భాస్కరతో పాటు నంది అవార్డును అందుకోనున్నారు. ఈ సందర్బంగా పురోహిత సంఘం నాయకులు, వివిద సంఘాల ప్రతినిధులు విజయ్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలి

### -సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

**పెద్దేముల్, మార్చి 23, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో జనచైతన్య వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 24 నుంచి 29 వరకు నిర్వహిస్తున్న జన చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని అన్నారు. అంతెగాకుండా వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 26న మధ్యాహ్నం 12-00 గంటలకు నిర్వహించే జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని అన్నారు. ఇట్టి యాత్రకు గ్రామ సేవకులు, అంగన్‌వాడి టీచర్స్, ఆశావర్కర్లు, పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్, లింగేష్, రాజు, నాగప్ప, మైబు, వెంకటయ్య, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు హెల్త్‌కిట్ల పంపిణీ

**కొత్తూర్, మార్చి 23, ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గురువారం హెల్త్ కిట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... .ప్రతి కిట్‌లో ఉద్యోగులకు ఉపయోగపడే మాస్కులు, శానిటైజర్లు, సబ్బులు, బూట్లు, రెయిన్ కోట్లు మొదలైన 11రకాల వస్తువులు ఉన్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ తెలిపారు. ఈకార్యక్రమంలో కమిషనరేట్ వీరేందర్, వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్ చంద్రకళరాజేందర్‌గౌడ్, బ్యాగరి ప్రసన్నలతయాదవయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దాసరి నర్సింహా, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



పారిశుధ్య కార్మికులకు మాస్కులు, శానిటైజర్లు అందజేస్తున్న చైర్‌పర్సన్

# అభివృద్ధిపై అశ్రద్ధ చేయరాదు

### -గ్రామాభివృద్ధికి రూ.30 లక్షలు మంజూరు

### -ఎమ్మెల్యే అనంద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.ఆనంద్

**మర్పల్లి మార్చి 23 ప్రభాతవార్త :**
అభివృద్ధిపై అశ్రద్ధ చేయరాదని నిదులు మంజూరి జరుగుతున్న పారిశుధ్యం పనులు ఎందుకుచేయడం లేదని అధికారులు ప్రజాప్రతినిధులు అభివృద్ధిపై దృష్టి సారించాలని వికారాబాద్ ఎమ్మెల్యే డా.మెతుకుఅనంద్ అన్నారు. మర్పల్లి మండల కేంద్రంలో గురువారం నాడు మీతోనేను కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 6గంటలకుగ్రామానికి చేరుకొని అధికారులు ప్రజా ప్రతినిదులతో కలసి గ్రామంలో వీదులన్ని పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నీటిసమస్య అధికంగా ఉందని పారిశుధ్యం సక్రమంగాలేదు విద్యుత్ సమస్యలు ఉండడంతో సంబందిత అధికారులతో చర్చించారు. మౌలిక వసతులు నీరు మురుగుకాల్వలు పారిశుద్యం పలు సమస్యలను అడిగి తెలుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మర్పల్లిలో పారిశుధ్యం పనులు అద్వానంగా మారాయని పంచాయితి అభివృద్ది నెలకు 7 లక్షల రూపాయలు వస్తున్న పనులు ఎందుకు చేయడం లేదని అధికారులను ప్రశ్నించారు. పారిశుద్య పనులు పెంటకుప్పలు పాడుబడిన ఇండ్లను వారం రోజుల్లో తొలగించాలని లేని పక్షంలో తగు చర్యలు తప్పవన్నారు. నిదులున్న ఇంతటి నిర్లక్షం తగదన్నారు గ్రామంలో నీటి సమస్య అధికంగా ఉందని వెంటనే కొత్త పైపులైన్ వేసి నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. విద్యుత్ లూజు వైరును సరిచేయాలని ఇనుప స్తంభాలను తొలగించాలని ఏఈని ఆదేశించారు. ఇటీవల కురిసిన వడగండ్ల వానకు పంటలు నష్టం జరిగిందని వ్యవసాయ శాఖ, ఆర్టీకల్చర్ అధికారులు పంట నష్టాన్ని అంచనవేయలరి కోరారు. 86 ఎకరాల్లో జన్న మొక్కజోన్న పంటలు 90ఎకరాల్లో పండ్లు కురగాయలు నష్టపోయినట్లు అధికారులు తెలిపారు ప్రజా సంక్షేమం కోసం కెసిఆర్ సలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు రైతుబంధు రైతు బీమ వంటి పథకాలతో రైతులకు ఆత్మవిశ్వాసం కలిపించారని అన్నారు. గ్రామాల అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పని చేసె ప్రభుత్వమన్నారు. ప్రజల మేలు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుంటే బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి సామాన్యుడి నడ్డివిరుస్తున్నారని ఆయన అన్నారు ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించెందుకు అధికారులతో కలసి గ్రామాల్లో పర్యటింస్తు సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. మర్పల్లి అభివృద్ధికి 30 లక్ష రూపాలు మంజూరి ఇస్తున్నమనివాటితో అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు జడ్పిటీసి మధుకర్ మాట్లాడుతూ గ్రామంలోని ఆర్‌ఆడ్‌బీ రోడ్డు అధ్వానంగా మారిందని రోడ్డు మంజూరికి కృషి చేయాలని బస్టాండ్ నిర్మాణం పార్మెషన్ రోడ్లు మంజూరి ఇవ్వాలని మర్పల్లికి బస్సులు నడుపాలని ఆయన కోరారు. ఈసమావేశంలో మండల ఉపాద్యక్షులు మొహన్‌రెడ్డి ఎంపిటీసి వివిద శాఖల అధికారులు నాయకులు ప్రభాకర్‌గుప్త నాయబ్‌గౌడ్ కలిమొదిన్ శ్రీకాంత్‌రెడ్డి మదు గఫర్ రాచన్న తదితరులు పాల్గోన్నారు.

# సిసి రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
జిల్లాలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో అన్ని గ్రామ పంచాయతీలకు మంజూరైన సిసి రోడ్ల నిర్మాణ పనులను ఈనెల 25లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సిసి రోడ్ల నిర్మాణ, ఎఫ్‌టిఓ అప్లోడ్ పనులపై పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అన్ని గ్రామాలలో ఈ నెల 15వరకు పూర్తి కావాల్సిన పనులు ఇంకా కొన్ని అసంపూర్తిగా ఉన్నాయని మంజూరైన పనులన్ని ఈనెల 25లోపు 100శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్ల నిర్మాణ కొరకు జిల్లాకు ఎన్‌ఆర్‌ఈజిఎస్ కింద మంజూరైన 60 కోట్ల రూపాయలను పూర్తిగా సద్వినియోగం చేసుకొని సిసి రోడ్ల నిర్మాణంతో పాటు ,ఎఫ్‌టిఓలను వెంటనే అప్లోడ్ చేయాలన్నారు. సమయం తక్కువగా ఉన్నందున అధికారులందరూ గట్టిగా పని చేసి ఒక్క రూపాయి కూడా వృధా కాకుండా నిధులను చదివిన విషయాలను సూచించారు. కొన్ని గ్రామాలలో సర్పంచ్‌లు సరిగా స్పందించడం లేదని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్‌కు తెలుపగా, కలెక్టర్ స్పందిస్తూ అట్టి గ్రామాల సర్పంచ్‌లతో మాట్లాడుతూ... గ్రామాలలో వెంటనే అభివృద్ధి పనులకు సర్పంచ్‌లు సహకరించాలని రేపటి నుండి పనులను చేపట్టి రెండు రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంతే కాక ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో మన ఊరు మనబడి పనులు కూడా చేపట్టి ఎఫ్‌టిఓలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఇఇ శ్రీనివాస్ రెడ్డి, డిఈలు ,ఏఈలు, జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్, పలు మండలాల ఎంపిడివోలు సర్పంచ్, పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

### -ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్



మేడిగడ్డలో సిసి రోడ్ల పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**ఆమనగల్లు, మార్చి23, ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతున్నామని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. మారుమూల గ్రామాలలో కూడా మౌలిక వసతులను కల్పిస్తున్నామని, రహదారులు, సిసిరోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పరిచి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. ఆమనగల్లు మండలం మేడిగడ్డ గ్రామంలో గురువారం ఎంపిపి అనితవిజయ్, జడ్పిటీసీ అనురాధపత్య నాయక్, సర్పంచ్ అంబర్‌సింగ్‌లతో కలిసి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ సిసి రోడ్ల పనులను ప్రారంభించారు. రూ. 30లక్షల నిధులతో నూతనంగా సిసిరోడ్డును నిర్మించనున్నారు. ఈసంధర్భంగా జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. తండాలు, మారుమూల గ్రామాలు ప్రత్యేక పంచాయతీలుగా ఆవిర్భవించి నేడు ప్రగతి పథంలో దూసుకుపోతున్నాయన్నారు. అన్ని గ్రామాలకు సమాన ప్రాధాన్యతినిస్తూ అభివృద్ధి చేపడుతున్నామని ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో ఎస్సిఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యుడు పత్యానాయక్, సయ్యద్ ఖలీల్, విఠాయిపల్లి రమేశ్, పూసలి భాస్కర్, రమేశ్‌నాయక్, దేరంగుల వెంకటేశ్, రవిందర్‌నాయక్, శంకర్‌నాయక్, రాములు, శేఖర్, కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందుతున్నాయి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

**షాబాద్, మార్చి 23, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందుతున్నాయని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. గురువారం మండల పరిధిలోని మక్తగూడ గ్రామంలో 10గ్రామపంచాయతీల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మక్తగూడలో బీఆర్ఎస్ పార్టీ జెండాను జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతి మహేందర్‌రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఆయా గ్రామాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కడుపులో బిడ్డగా ఉన్నప్పటి నుండి పెళ్లి వరకు కూడా గర్భిణీ స్త్రీలకు పోషకాహారం, కేసీఆర్ కిట్, గురుకుల పాఠశాలలు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్న ఘతన సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని పనులు బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేసిందన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. షాబాద్ మండలంలో చందన్‌వెళ్లి, సీతారాంపూర్‌లో నెలకొన్న పరిశ్రమల వల్ల యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరవేయాలన్నారు. ఎన్నికల ముందు వచేఇ్చ పగటి వేశగాళ్లను నమ్మి మోసపోవద్దన్నారు. మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మెన్లు వెంకటయ్య, నక్క శ్రీనివాసగౌడ్, మండల యూత్ అధ్యక్షులు పీసరి సతీష్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ మల్లేష్, నాయకులు బిపి.వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ఆయా గ్రామాల కార్యకర్తలు ఉన్నారు.

## చెత్తను శుభ్రం చేయించిన అధికారులు

### -(వార్త కథనానికి స్పందన)



చెత్తను శుభ్రం చేయిస్తున్న అధికారి

**మొయినాబాద్, మార్చి 23, ప్రభాతవార్త :** వార్త కథనానికి స్పందన మొయినాబాద్ మండలంలోని కాశీంబౌలి పంచాయితీ అనుబంధ గ్రామమైన నజీబ్ నగర్ గ్రామ రెవెన్యూలోని మృతసంజీవని ఆశ్రమంలో ప్రాంగణంలులో అర్ధరాత్రి సమయంలో ఇష్టానుసారంగా వ్యర్థాలను కాల్చుతు, పర్యావరణం, ఇటు గ్రామస్థులకు పొగ కమ్ముకోని తీవ్ర ఇబ్బందుకు గురౌతున్నారని గ్రామస్తులు వార్త పత్రిక ద్వార అధికారులు స్పందించాలంటు ఇచ్చిన కథనానికి అధికారులు స్పందించి వెంటనే ఉదయం పంచాయితీ సెక్రెటరి మహేశ్వర్ గ్రామ పంచాయితీ సిబ్బందిని తీసుకోని ఆశ్రమం వద్దకు వెళ్లి అక్కడ ఉన్న చెత్తను పూర్తిగా తీసివేసి శుభ్రం చేశారు, ఇంకోక్కసారి ఇక్కడ కాల్చకూడదని, ఏమైన చెత్త ఉంటే గ్రామ పంచాయితీ సిబ్బంది వస్తుందని రోజు చెత్త బండిలో వేయాలని వారికి సూచించారు, ఇంకోక్కసారి ఇలాంటి వ్యర్థాలను కాల్చోదంటు హెచ్చరించారు. మరోకసారి వ్యర్థాలను కాల్చితే ఆశ్రమం పై చర్యలు తీసుకుంటామని అన్నారు. వార్త కథనానికి అధికారులు స్పందించి చర్యలు తీసుకున్నందుకు గాను గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నో నెలల తరబడి ఉన్న సమస్యకు పరిష్కారం దోరకడంతో గ్రామ స్థులు ఊపిరి పీల్చుకున్నారు,

# సిఎం కెసిఆర్ కృషితోనే పంచాయతీలకు అవార్డులు

### -మంత్రి మల్లారెడ్డి



డబిల్‌పూర్ సర్పంచ్ గీత భాగ్యరెడ్డికి అవార్డును అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, మార్చి 23. ప్రభాతవార్త :**
రాష్ట్రంలో గ్రామాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ చేపట్టిన చర్యలతో దేశంలోనె అత్యుత్తమ గ్రామ పంచాయతీలుగా తెలంగాణలోని పంచాయతీలు నిలిచాయని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. అంతర్జాతీయ గ్రామీణ పంచాయతీ అవార్డుల ప్రధానం సందర్భంగా మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయతీలకు దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ స్టేట్ వికాస్ పురస్కార్ మండలంలోని గ్రామ పంచాయతీలకు అవార్డులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం మౌళిక వసతుల కల్పనకు కృషి చేసిందని అన్నారు. గ్రామ గ్రామాన డంపింగ్ యార్డులు, వైకుంఠదామాలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు, నర్సరీలు ఏర్పడ్డాయని తెలిపారు. అందువల్లే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విదంగా తెలంగాణలోని గ్రామ పంచాయతీలు ఉత్తమ పంచాయతీలుగా నిలిచాయన్నారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు గ్రామాల్లో ఉత్తమ సేవలు అందించి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నందారెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేష్, సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయనందరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, ఎంపిడిఓ పద్మావతి, సొసైటీ చైర్మన్ సురేష్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు రాజమల్లారెడ్డి, గోపాల్‌రెడ్డి, భాగ్యరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర నాటక ప్రదర్శన

### - ప్రారంభించిన కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి



కళాకారులకు శుభాకాంక్షలు జడ్పీటీసీ తాండ్రవిశాలశ్రవణ్‌రెడ్డి, తదితరులు

**షాద్‌నగర్, మార్చి 23, (ప్రభాతవార్త) :**
తెలుగు నామ సంవత్సర శోభకృత్ ఉగాది పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో బుధవారం రాత్రి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర నాటక పున: ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గ్రామ సర్పంచి విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రామ పెద్దలతో కలిసి నాటకాన్ని జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ... వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర నేటి యువత తప్పకుండా తెలుసుకోవాలని, ఇలాంటి నాటకాల ద్వార ప్రజలకు, యువతకు ఆయన గొప్పతనం మరింత సరలంగా అర్థమవుతుందని అన్నారు. అంతరించిపోతున్న నాటకాల ప్రదర్శనను ఎన్నో ఏళ్ల తర్వాత ప్రజల కరతాల ధ్వనులతో, ఆనందోత్సవాల మధ్య పున: ప్రదరశనను చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉగాది పర్వదినోత్సవం సందర్భంగా నిర్వహించే ఈ నాటక ప్రదర్శన 24, 26, 28వ తేదీలలో వివిధ బాగాలుగా ప్రదర్శించడం జరుగుతుందని నాటక మండలి తెలిపారు. ఈ నాటక ప్రదర్శ ప్రదర్శించడానికి సహకారం అందించిన వారిలో కీ॥శే॥ తాండ్ర నారాయణరెడ్డి కుటుంబికులు, పి.కృష్ణయ్య, ఎం.డి. జహంగీర్, ఆకుల రామచంద్రయ్య, పి.సుధాకర్, కందాడ లక్ష్మయ్య, బి.జంగయ్య, తాండ్ర వెంకట్‌రెడ్డి, కె.పెంటోజీ, ఎల్.ఫకీరయ్యగౌడ్, ఎల్.శ్రీనివాసులుగౌడ్, ఆంజనేయయులు, ఎస్.బాలయ్య, ఎస్. సుధాకర్, పి.యాదయ్య, బాలరాజు, సత్యంగౌడ్, వి.లింగం, వి.శేఖరయ్య తదితరులు ఉన్నారు.

## అమర వీరుల త్యాగాలు మరువలేనివి

### - కౌన్సిలర్ సరితాయాదగిరియాదవ్

**షాద్‌నగర్, మార్చి 23, (ప్రభాతవార్త) :** దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సహితం లెక్క చేయకుండా అమరులైన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని షాద్‌నగర్ మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్ సరితాయాదగిరియాదవ్ అన్నారు. గురువారం భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్థంతి సందర్భంగా 22వ వార్డులో ఉన్న భగత్ సింగ్ విగ్రహం వద్ద కౌన్సిలర్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ సరితాయాదగిరియాదవ్ మాట్లాడుతూ... 23 ఏళ్ల వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్ త్యాగాన్ని ఎన్నటికి మరువలేనిదని, నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోని దేశ అభివృద్ధికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా భగత్ సింగ్‌తో పాటు రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను బ్రిటీష్ ప్రభుత్వం ఉరి తీసిందని, కాసేపట్లో ఉరికంభం ఎక్కబోతున్న భగత్ సింగ్ ముఖంలో కాసింత కూడా భయం, ఆందోళన లేకపోవడం పట్ల ఆయన దేశభక్తి గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేస్తుందని ఆమె కొనియాడారు. భగత్ సింగ్ మొక్కవోని ధైర్యంతో ఉరి కొయ్య ముందు నిలుచున్నారని, ఆయన వెంటే ఆయన స్నేహితులు సహితం దేశం కోసం తమ ప్రాణాలు అర్పించడానికి ఎప్పుడో సిద్ధమయ్యామని వాళ్లు నినాదించడం చాలా గొప్ప విషయమన్నారు. దేశం కోసం వాళ్ల తెగువ, సాహసమే నేటి తరాలకూ ఆదర్శం కావాలని, వారి ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ కొండ చంద్రశేఖర్‌గౌడ్, కార్మిక నేత పినపాక ప్రభాకర్, బీఆర్ఎస్ మున్సిపల్ కార్యదర్శి మలినేని సాంబశివరావు, కాలనీ వాసులు నాయకులు బిక్షపతి, రోమియో రమేష్, బాస రాజు, ఇప్పలపల్లి సురేష్ నర్సింలు, ఖాజా, డాక్టర్ ప్రవీణ్, నర్సింలు యాదవ్, వంటల శ్రీను, నర్సింలు యాదవ్, వెంకటేష్‌యాదవ్, మంగలి సురేష్, మంగలి శ్రీను, తులసీరాం తదితరులు పాల్గొన్నారు.



. భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న కౌన్సిలర్, తదితరులు

## ముస్లిం వెల్ఫేర్ నూతన కార్యవర్గం ఎన్నిక చెల్లదు

**తాండూరు, మార్చి 23, ప్రభాతవార్త :**
తాండూరు ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక చెల్లదని అసోసియేషన్ అధ్యక్షులు ఖుర్షిద్ ఉస్సేన్, ఎంఐఎం అధ్యక్షులు హాది షహెరీలు పేర్కొన్నారు. గురువారం అసోసియేషన్ సభ్యులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 14న తాండూరులోని మదీన మసీదులో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా కమల్ అతహార్, ప్రధాన కార్యదర్శిగా ఖాలిద్ సైఫ్ ఉల్లా, మహమ్మద్ యూనుస్‌లను ఎన్నుకున్నట్లు వచ్చిన ప్రకటనలో వాస్తవం లేదని అన్నారు. నూతన కార్యవర్గంతో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఎలాంటి సంబంధం లేదని కొట్టిపారేశారు. ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ చట్టానికి విరుద్ధంగా ఎన్నికలు నిర్వహించారని, కావున వారి ఎన్నిక చెల్లదని అన్నారు. ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ 6607/1997లో రిజిస్ట్రేషన్ చేయబడిందని గుర్తు చేశారు. అప్పటి నుండి పలు దఫాలుగా నూతనంగా ఎన్నుకున్న కార్యవర్గాన్ని రిజిస్ట్రేషన్ జరిగిందని తెలిపారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ చేసిన కార్యవర్గంలో అధ్యక్షులుగా మహ్మద్ ఖుర్షిద్ హుస్సేన్, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ రహమాన్ ముజాహిద్, మహమ్మద్ జైనోద్దీన్, ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ హాది షహెరీలు ఉన్నారని ఉన్నారని, గత ఏడాది రెన్యూవల్ చేసిన కార్యవర్గం పదవి కాలం 2027 వరకు కొనసాగుతుందని వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎన్నుకున్న నూతన కార్యవర్గం చెల్లదని అన్నారు. కావాలనే ముస్లిం అసోసియేషన్ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ అక్రమాలపై జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్, పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డిలకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు జమీల్ హైమద్, అబ్దుల్ సత్తార్, లాయకత్ అలీ, షౌకత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నేతలు.